APTEL /25/A2860

# సీమ వార్త
తెలుగు దినపత్రిక

E వార్త NEWS

**విలేకరులు కావలెను**

సీమ వార్త తెలుగు దినపత్రిక ఏపీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల వారీగా బ్యూరో ఇన్చార్జులు స్టాఫ్ రిపోర్టర్లు ఆర్సీ ఇన్చార్జిలు వెంటనే కావలెను అర్హత కనీసం డిగ్రీ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

వివరాలకు సంప్రదించండి
చీఫ్ ఎడిటర్ బీరె ఈశ్వరయ్య
9490860881

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 181 | పేజీలు : 4 | మంగళవారం 7 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## ఏపీకి అదనంగా చేరిన 1.90 లక్షల డోసుల
# హెచ్‌పీవీ టీకా

**3.45 లక్షల్లో ఇప్పటికే 33.19% మంది బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ**

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**మంగళగిరి**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరో 1,90,890 డోసుల హె చ్ పీ వీ వ్యాక్సిన్ ను పంపించింది. గర్భాశయ ముఖ ద్వార (సర్వైకల్ క్యాన్సర్) బారి నుంచి తప్పించేందుకు 14-15 ఏళ్ల బాలికల కోసం కేంద్రం తొలివిడత కింద గత నెలలో 1,90,800 డోసుల వ్యాక్సిన్ ను పంపింది. ఇందుకు అదనంగా మరో 1,90,890 - మిగతా3లో

## ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత
# ప్రభుత్వానిది

- గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం
- ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు-ప్రగతి తీసుకువచ్చాం
- "నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- రాయలసీమను ప్రపంచానికే హార్టికల్చర్ హబ్



**అమరావతి**

బ్యాంకుల్లో డబ్బు దాచినట్లే భూగర్భాన్ని జల బ్యాంకుగా మారుద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అలా చేస్తే ఏపీలో కరవే ఉండదన్నారు. చెరువులు, సాగునీటి కాలువల్ని ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా వదులుకోవాలని స్పష్టం చేశారు. లేదంటే అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. "నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత" అంటూ అనంతపురం జిల్లా యాడికిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. తొలుత భూగర్భ జలాల పెంపు విధానాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఉత్తమ విధానాల గురించి - మిగతా3లో



## సీఎం దేవుడేమీ కాదు!

- మోదీ, పినరయి విజయన్ అహంకారులు'
- రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు
- కేరళ ఎన్నికల కోసం బీజేపీ, సీపీఎం మధ్య డీల్
- ప్రియాంక గాంధీ ఆరోపణ
- "ఎల్‌డీఎఫ్‌కు ఒక అదృశ్యహస్తం సహాయం చేస్తోంది
- ప్రస్తుత ప్రభుత్వం నిజమైన వామపక్షంలా పరిపాలన చేయడం లేదు.

## పుష్కలంగా ఆహార నిల్వలు

- దేశంలో మూడు రెట్లు అధికంగా ఆహార నిల్వలు
- దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు
- నిత్యావసర వస్తువుల ధరల విషయంలో కీలక ప్రకటన చేసిన కేంద్ర ప్రభుత్వం
- దేశంలో పుష్కలంగా ఆహార నిల్వలు ఉన్నాయన్న మోదీ సర్కార్




# మరో అడుగు

**రాష్ట్రపతి భవన్‌కు చేరిన అమరావతి చట్టబద్ధత బిల్లు**

**ఇవాళ రాష్ట్రపతి ఆమోదముద్ర వేసే అవకాశం ఉందన్న ప్రభుత్వ వర్గాలు**

**పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం ఆమోదం తెలపనున్న రాష్ట్రపతి**

**ఆమోదం అనంతరం చట్టరూపం దాల్చనున్న బిల్లు**



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టరూపం దాల్చనుంది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. పార్లమెంట్ తీర్మానంతో చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా అమరావతికి శాశ్వతంగా దృఢత్వం వచ్చింది. సుమారు 5 గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోక్‌సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. నేడు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందనిప్రభుత్వ - మిగతా3లో



## సోమవారంలోపే 60లక్షల
## క్లెయిమ్‌ల పరిష్కారం

- బంగాల్ ఎస్ఐఆర్‌పై సుప్రీం కోర్టు విచారణ
- అభ్యంతరాల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేసిన సర్వోన్నత న్యాయస్థానం
- రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర బలగాలను ఉపసంహరించేది లేదు

## చొరబాటుదారులను బాధితులుగా చూపిస్తున్న కాంగ్రెస్

- "బీజేపీ అసోంలోని అక్రమ భూఆక్రమణలను అరికట్టాలని చూస్తోంది
- స్వదేశీ ప్రజలను ముప్పులోకి నెట్టే ప్రయత్నం: మోదీ
- 'మహిళా రిజర్వేషన్ చట్టం వల్ల రాష్ట్రాల ప్రాతినిధ్యానికి ఎలాంటి ఢోకా ఉండదు'
- అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



## విద్యార్థులు యువ శాస్త్రవేత్తలుగా ఎదిగి
# దేశసేవలో భాగం కావాలి




- బంగారు పతకాలు సాధించిన అనంత జేఎన్టీయూ విద్యార్థులు
- గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేత
- తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా విద్యార్థులంతా అడుగులు వేయాలని సూచించిన గవర్నర్

**అమరావతి**

విద్యార్థులంతా యువ శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశసేవలో భాగం కావాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. అనంతపురం జిల్లా జేఎన్టీయూ 15వ స్నాతకోత్సవ వేడుకలు ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. జేఎన్టీయూ ఉపకులపతి సుదర్శనరావు అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జేఎన్టీయూ కళాశాల అధికారులు గవర్నర్ అబ్దుల్ నజీర్?కు గౌరవ వందనంతో సాదర స్వాగతం పలికారు. ఆ తర్వాత ప్రముఖ విద్యావేత్త, కేరళకు చెందిన డాక్టర్ టేస్సి థామస్?కు గౌరవ డాక్టరేట్?ను ప్రదానం చేశారు. - మిగతా3లో



## పాకిస్థాన్ బెదిరింపులపైనా మోదీ స్పందించలేదు

- ప్రధాని రాజీనామా చేయాలి : మమత కీలక వ్యాఖ్యలు
- కోల్‌కత్తాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి హెచ్చరిక
- బంగాల్ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావించలేదు
- మేం కఠిన చర్యలు తీసుకుంటామని ఎందుకు అనలేదు

## తుది దశకు భోగాపురం
## విమానాశ్రయం పనులు

**జులై లేదా ఆగస్టులో ప్రారంభం: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

**విమానాశ్రయ నిర్మాణ పనులు 97% వరకు పూర్తి**

**జులై 5, 8 లేదా ఆగస్టు 17, 19 తేదీలలో ఏదో ఒక రోజున భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించే అవకాశం**



**అల్లూరి**

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకంగా నిలిచే అల్లూరి సీతారామరాజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు చివరి దశకు చేరుకున్నాయని, ఈ సంవత్సరం జులై లేదా ఆగస్టు నెలలో ప్రారంభిస్తామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చెప్పారు. ఆదివారం విజయనగరం, పార్వతీపురం జిల్లాల్లో పర్యటించిన ఆయన విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించారు. గతంలో పనుల్లో వేగం పెంచాలని విమానాశ్రయ నిర్మాణ సంస్థ జీఎంఆర్‌ను సీఎం చంద్రబాబు కోరిన విధంగానే ఇక్కడ పనులు - మిగతా3లో

# శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవం







-- రథోత్సవానికి బ్రహ్మరథం పట్టిన అశేష జనవాహిని.

-- అంగరంగ వైభవంగా ఉత్సవాలు.

-- అడుగడుగునా భక్తుల నీరాజనం.

-- జై చౌడేశ్వరి మాతా నినాదాలతో మార్మోగిన అమడగూరు.

-- అనేక రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు.

అమడగూరు,ఏప్రిల్,04:- సీమ వార్త

శ్రీ సత్య సాయి జిల్లా అమడగూరు మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగాయి.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా రథోత్సవం,జ్యోతి ఊరేగింపు,ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి నూతన బ్రహ్మరథం (తేరు) భక్తులను అమితంగా ఆకట్టుకుంది.ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆలయ ధర్మకర్త,మాజీ జెడ్పిటిసి పొట్ట పురుషోత్తం రెడ్డి,ఉమాదేవి దంపతులు ఉత్సవ కర్తలుగా వ్యవహరించగా,పొట్ట జయదేవ రెడ్డి,గీతమ్మ,పొట్ట మల్లికార్జున రెడ్డి,పూజిత,రక్షిత్ రెడ్డి,పూజారెడ్డి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా పాల్గొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.సుమారు 50 అడుగుల ఎత్తైన మహా బ్రహ్మరథోత్సవానికి కర్ణాటక నుంచి తెప్పించిన మల్లెపూలు,పరిమళ పుష్పాలు,రంగురంగుల తోరణాలు,విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు.రాత్రివేళ వెలుగుల నడుమ రథం మరింత శోభాయమానంగా దర్శనమిచ్చింది.ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి మంగళ వాయిద్యాల నడుమ రథోత్సవాన్ని ప్రారంభించగా,భక్తులు "జై చౌడేశ్వరి మాతా" నినాదాలతో పురవీధులను మార్మోగించారు.ఆనవాయితీ ప్రకారం గ్రామ నడిబొడ్డులోని ఉట్టి ప్రాంతం వరకు అమ్మవారి రథాన్ని ఘన ఊరేగింపుగా తీసుకెళ్లారు.అక్కడ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం అమ్మవారి జ్యోతికి పుణ్యాహవాచనం,శాంతి పూజలు,సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం శ్రీ మహా జ్యోతిని రథం ముందు ఆలయం వరకు ఘన ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తులకు తిలకించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా భక్తులు అడుగడుగునా పసుపు,కుంకుమ,టెంకాయలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు.మహిళలు హారతులు పట్టి అమ్మవారికి మంగళారతులు సమర్పించగా, యువత,చిన్నారులు ,వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ జ్యోతి మహోత్సవానికి కర్ణాటక,తెలంగాణ,తమిళనాడు సహా అనేక రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.అమ్మవారు పురవీధుల గుండా తిరిగి ఆలయానికి చేరుకోగా గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్నదానం, తాగునీరు,మజ్జిగ, ప్రసాదం,వైద్య శిబిరాలు,ఇతర సౌకర్యాలు సమకూర్చారు.జ్యోతి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపం ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అమ్మవారి సన్నిధిలో కర్ణాటక రాష్ట్రం ఉత్తరహళ్లి ఎమ్మెల్యే కృష్ణప్ప వ్యక్తిగత సలహాదారులు శీనప్ప,మంజునాథ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కృష్ణప్ప పేరుమీద ప్రతి భక్తుడికి ఉచితంగా లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు.భక్తులు కూడా తమవంతుగా నీళ్లు,మజ్జిగ



సరఫరా చేస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అలాగే పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి జ్యోతి ఉత్సవాలలో పాల్గొని శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.జ్యోతి ఉత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నల్లమాడ సీఐ శ్రీనివాసులు,అమడగూరు ఎస్సై గోపాల్ కృష్ణ,ఓడీసీ ఎస్సై మల్లికార్జున రెడ్డి,తనకల్లు,నల్లమాడ ఎస్సైలు ఆధ్వర్యంలో దాదాపు 100 మంది పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పొట్ట పురుషోత్తం రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,మండల ప్రజలు,వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# జల భద్రత మన భవిష్యత్తు తరాలకు పూర్తి భద్రత.

- నియోజకవర్గంలో రూ.2కోట్ల 95 లక్షలతో భూగర్భ జలాల పెంపుకు ప్రత్యేక చర్యలు .

- జలధార పథకం ద్వారా బీడుపల్లి క్రాస్ వద్ద వంక పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి ఏప్రిల్06 (సీమవార్త బ్యూరో) :-

జల భద్రత మన భవిష్యత్తు తరాలకు పూర్తి భద్రత అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి మండలంలోని బీడుపల్లి క్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలో ప్రవహిస్తున్న వంక పనులను సోమవారం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జలదార పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు పనులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా కాలువ పనుల వద్ద పూజలు నిర్వహించి జెసిబి ద్వారా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 2.95 కోట్లతో జలధార పథకం ద్వారా 64 పనులను గుర్తించి భూగర్భ జలాల పెంపు కార్యక్రమాన్ని రాష్ట్ర ఇరిగేషన్ ద్వారా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో 193 చెరువులను నీటితో నింపే కార్యక్రమానికి రూ.800 కోట్లతో పనులు ప్రారంభించామని,తొలి విడతగా రూ.40 కోట్లు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరైనట్లు తెలిపారు. కరువు ప్రాంతమైన రాయలసీమను 30 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. ఇందులో ఇరిగేషన్ తో పాటు పండ్లతోటలు





డ్రిప్పు , స్ప్రింకర్లు డ్రోన్లు తదితర వ్యవసాయ పరికరాలను రాయితీతో అందించి ఉద్యాన హబ్ గా మార్చే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అంతేకాకుండా పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం మూడు మండలాలకు సమగ్ర త్రాగునీటి పథకం ద్వారా సుమారు 136 కోట్లతో ఈ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చడానికి సత్యసాయి బాబా ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో అతి త్వరలో పనులు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఓడి చెరువు నల్లమాడ అమడగూరు మండలాల్లో రామినేటి పథకానికి 110 కోట్లు నిధులతో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ఒక ప్రణాళికతో ముందుకు పోతున్నామని పేర్కొన్నారు అందులో భాగంగానే అమడుగురు మండలంలో 5000 ఎకరాల్లో రిలయన్స్ సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి సుమారు 2000 మందికి పైగా ప్రత్యక్ష పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సోలార్ ప్రాజెక్టు కింద భూములు తీసుకున్న రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు చొప్పున ఆ సోలార్ ప్రాజెక్టు ద్వారా సంబంధిత రైతుకు డబ్బులు చెల్లించే ఏర్పాట్లు చేస్తామన్నారు. దేశంలోనే అత్యంత వర్షాభావం తక్కువ కలిగిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో పండ్లతోటల సాగుతో పాటు ఫ్రూట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఇతర వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సువర్ణ,పుట్టపర్తి పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజనేయులు టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,మండల తహసీల్దారు కళ్యాణ్ ,ఇరిగేషన్ ఈఈ గురుమూర్తి ,డిఈ గంగాధర్, ఇరిగేషన్ జేఈలు జమునాబాయి, సుధాకర్ రాజు, కూటమి పార్టీల నాయకులు శ్రీరాంనాయక్,మనోహర్ మాల,అంబులెన్స్ రమేష్, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగప్రతిష్టపన కార్యక్రమం



మడకశిర ఏప్రిల్ 6 సీమ వార్త

నియోజకవర్గ పరిధిలోని అగలి మండలం డొక్కలపల్లి పంచాయితీ వద్రహట్టి హనుమయిన పాల్య గ్రామంలో సోమవారము ఘనంగా నాగల ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టారు. జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మాజీ ఎంపీపీ నరసింహప్ప, టిడిపి నాయకులు రమేష్ సదానందప్ప గ్రామస్తులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## చంద్రబాబు కు స్వాగతం పలికిన "పత్తి"

అనంతపురం ఏప్రిల్ 6 సీమ వార్త.



లిఅనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా, తాడిపత్రి నియోజకవర్గం, యాడికి మండలంలోని వేములపాడులో జలధార-నీటి భద్రత కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ పుష్ప గుచ్చం అందచేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఖజూంఅనఎ కి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగింది.

## పట్టణంలో ఫ్లెక్సీల నిర్వహణపై అఖిలపక్ష నాయకుల సమావేశం.

- మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య.

ధర్మవరం ఏప్రియల్ 06, సీమ వార్త ;



ధర్మవరం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఫ్లెక్సీల నిర్వహణపై పట్టణంలోని రాజకీయ నాయకులకు, ఫ్లెక్సీ నిర్వాహకులకు, మేదర సంఘ నాయకులతో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, సీనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ధర్మవరం ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడైనా సరే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవాలంటే మున్సిపల్ కార్యాలయం ద్వారా అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన తర్వాత నిర్ణీత సమయం ముగిసిన వెంటనే మీరే స్వతహాగా ఫ్లెక్సీలను తొలగించుకోవాలని తెలిపారు. రోడ్డు డివైడర్ల మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వలన వాహనదారులకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పట్టణమునందు అనధికారికముగా కట్టిన ఫ్లెక్సీలను వెంటనే మీరే స్వతహాగా తొలగించుకోవలసినదిగా అన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

- సిఐటియు నాయకులు



ధర్మవరం ఏప్రియల్ 06, సీమ వార్త ;

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ వద్ద సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు మేకలబాబు, ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబులేసు, రెగ్యులర్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, పుల్లన్న, మాట్లాడుతూ, మునిసిపల్ పారిశుద్ధ్య విభాగానికి చెందిన అప్కాస్ కార్మికులకు మార్చి నెలకు సంబంధించిన జీతాన్ని ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, తల్లికి వందనంతో సహా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని, సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి,ప్రసాద్, పోకిరివెంకటేష్, సూరి, శీనా, రమేష్, చంద్ర, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం

టి సుండుపల్లి ఏప్రిల్ 6 సీమ వార్త



భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సుండుపల్లి బస్టాప్, పొలిమేరపల్లి, రాయవరం కూడలిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎస్.వి. రమణ గౌడ్ మాట్లాడుతూ, దేశ సేవ--అభివృద్ధి లక్ష్యంగా ప్రారంభమైన బీజేపీ నేడు కోట్లాది భారతీయుల ఆశయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. "సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" సిద్ధాంతంతో గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రెడ్డి రాజా, ఆచారి సుధాకర్, జనరల్ సెక్రటరీ నాగ శంకరయ్య, కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం.

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 06 సీమవార్త :






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ , తమిళనాడులో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో కృష్ణగిరి జిల్లా తళ్లి నియోజకవర్గంలో ఎన్డీఏ మద్దతుతో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి డాక్టర్ నాగేష్ కుమార్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అన్న నగర్ నుంచి తాలూకా కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి తమ మద్దతును ప్రకటించారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం, ఎన్డీఏపై పెరుగుతున్న విశ్వాసాన్ని స్పష్టంగా చూపించింది. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎన్డీఏకు ప్రజల్లో విస్తృత ఆదరణ లభిస్తోందని మంత్రి తెలిపారు., తమిళనాడులో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, బీజేపీ అభ్యర్థులకు లభిస్తున్న ఆదరణ ఆ మార్పుకు నిదర్శనమని పేర్కొన్నారు. డాక్టర్ నాగేష్ కుమార్ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వస్తున్నారని, ప్రతి కుటుంబానికి చేరువగా ఉండే అభివృద్ధి కార్యక్రమాలను చేపడతానని హామీ ఇచ్చారు.భారీ జన సమూహం మధ్య నామినేషన్ దాఖలు కార్యక్రమం విజయవంతంగా పూర్తవడం, రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ బలాన్ని ప్రతిబింబించే కీలక ఘట్టంగా నిలిచింది అని తెలిపారు.

సీమ వార్త

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు



**మడకశిర ఏప్రిల్ ఆరు సీమ వార్త** :నియోజకవర్గంలోని రోళ్ళా మండలం రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్లాపూర్ అమ్మ దేవతకు సీనియర్ టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి ప్రారంభమయ్యే పూజా కార్యక్రమంలో నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారం రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కన్వీనర్ ఈరన్న, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, తెలుగు యువత నాయకుడు యోగానంద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వ సభ్య సమావేశం



**సోమందేపల్లి ఏప్రిల్ 6 సీమ వార్త** :మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం అధ్యక్షతన సమావేశం జరిగింది. మండలంలో ని వివిధ శాఖలలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి, ఎంపీడీఓ వెంకటలక్ష్మి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డివి ఆంజనేయులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు



**మడకశిర ఏప్రిల్ 6:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురంజిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా హెలీప్యాడ్ వద్ద స్వాగతం పలికిన మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు , కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.

## జల ధారా కార్యక్రమం రైతులకు ఎంతో లాభదాయకం



**మడకశిర ఏప్రిల్ 6 సీమ వార్త** :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార కార్యక్రమం రైతులకు ఎంతో లాభదాయకమని బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప, రోళ్ళ మండల కన్వీనర్ జీకే ఈరన్న, అధ్యక్షులు దాసిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, ఏపీఐఐసీ డైరెక్టర్ రోల్లకొండ రామకృష్ణ, తెలుగు యువత నాయకుడు జిఎస్ యోగానంద్ తెలిపారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలలో చేపట్టి రైతులకు లాభం చేకూరే విధంగా చూడాలని తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో మండలాల వారీగా నాయకులు జలధార పోస్టర్లు విడుదల చేశారు. సప్లై ఛానల్ పూడికతీత పనులు చేపట్టడం వల్ల రైతులకు ఎంతో లాభాలేఖంగా ఉంటానని ఉంటుందని, సప్లై ఛానల్ లో నీరు ఉండటంవల్ల బావులు బోరులో నీరు పుష్కలంగా ఉండటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు రైతులు పాల్గొన్నారు.

## చిన్నారి కేయాన్ష్ కు ఆర్థిక సాయం అందజేసిన ముస్లిం సోదరులు



**లేపాక్షి ఏప్రిల్ 6 సీమ వార్త :**

లేపాక్షి మండల కేంద్రానికి చెందిన చిన్నారి కేయాన్ష్ ఎస్ఎంఎస్ –2 వ్యాధి సోకి పోరాడుతోంది. ఇటీవల తల్లిదండ్రులు తమ బిడ్డ ఆరోగ్య పరిస్థితిపై మీడియా పూర్వకంగా తెలియజేసి.. తమ బిడ్డ వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం చేయాలని దాతలను వేడు కోవడం జరిగింది. అందులో భాగంగా సోమవారం ముస్లిం మైనార్టీ సోదరులు ముందుకు వచ్చారు. చిన్నారి తల్లిదండ్రులకు స్థానిక మసీ దు నందు 25000 నగదును చిగితల నిమిత్తం అందజేశారు. సందర్భంగా కుటుంబ సభ్యులు ముస్లిం మైనార్టీ సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై స్పందించి ముస్లిం మైనార్టీ సోదరులు ఆర్థిక సాయం అందజే శారని వారికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

# విద్యార్థులు నూతన ఆవిష్కరణల కోసం అన్వేషించాలి.

**పుట్టపర్తి ఏప్రిల్ 6 సీమ వార్త.**

విద్యార్థులు ప్రతినిత్యం నూతన ఆవిష్కరణల కోసం అన్వేషిస్తూ తమ చదువులను కొనసాగించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు.శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లోని సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో 5 రోజుల పాటు ఇన్నోవేషన్ డిజైన్ మరియు ఎంటర్ప్రెనియర్ బూట్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఇన్నోవేషన్ ఆఫీసర్ అభిషేక్ రంజన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. తొలుత సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ హేమచంద్ర, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ , అభిషేక్ రంజన్, జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. కేంద్ర విద్యా శాఖకు చెందిన మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆరవ తేదీ నుండి 10వ తేదీ వరకు కళాశాలలో నిర్వహించనున్నారు. ఈ బూట్ క్యాంపులో దేశవ్యాప్తంగా ఉన్న 10 రాష్ట్రాల నుంచి మొత్తం 259 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిస్సా, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుంచి విద్యార్థులు తమ ఇన్నోవేషన్ ప్రాజెక్టులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఈ బూట్ క్యాంప్ లు అనేది విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతో దోహదపడతాయన్నారు. న్యూటన్ గురుత్వాకర్షణ శక్తిని కనుగొనడం, థామస్ అల్వా ఎడిసన్ బల్బును కనుగొనడానికి ఎన్నో రకాలుగా విఫలం చెందిన కూడా వారు నిరుత్సాహపడకుండా వేసిన అడుగే విజయం వైపు ముందుకు తీసుకెళ్లిందని అన్నారు. అదేవిధంగా ఒక సొంత కారు కూడా లేని వ్యక్తి ఉబర్ ని కనుగొన్న విధంగా చేసిందనీ. అదేవిధంగా విద్యార్థులంతా కూడా నూతన ఆవిష్కరణల కోసం ఈ బూట్ క్యాంపును వేదికగా ఉపయోగించుకోవాలని కలెక్టరు సూచించారు. అదేవిధంగా అభిషేక్ రంజన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇన్నోవేషన్ గుడ్ క్యాంపులను దేశంలోనే 30 వేరు వేరు ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతోందనీ. అందులో శ్రీ సత్య సాయి జిల్లాలోని సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్రంలోనే రెండవ క కళాశాలలో నిర్వహించాము. దీని యొక్క ముఖ్య ఉద్దేశం



ఏమంటే యువతలో పారిశ్రామిక నైపుణ్యం అభివృద్ధి చేయడానికి ఇది ఎంతో దోహదపడుతుందనీ, యువత సొంత గ్రామాలకి పరిమితం కాకుండా దేశంలో ఎన్నో పారిశ్రామిక ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే విధంగా తీర్చిదిద్దడమే ప్రధానమంత్రి ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి కళాశాల సిబ్బంది అశోక్ కుమార్, నాగరాజు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాసంకల్ప గర్జనకు ఉద్యోగులందరూ తరలి రావాలి

**గోరంట్ల ఏప్రిల్ 6 సిమ వార్త.**

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనే సంకల్పంతో ఏర్పడిన ఏపీ సిపిఎస్ ఈఏ సంఘం ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 1న కడప నగరం నందు తలపెట్టిన మహా సంకల్ప గర్జనకు సత్యసాయి జిల్లాలోని సచివాలయ ఉద్యోగులందరూ పెద్ద మొత్తంలో తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు నీలం అశోక్ కోరారు. ఈ కార్యక్రమ ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం సచివాలయ పని వేళలు ముగిసిన అనంతరం గోరంట్ల మండలంలోని మందలపల్లి గ్రామ సచివాలయంను సీపీఎస్ నాయకులు సందర్శించారు ఇందులో భాగంగా నూతన పెన్షన్ విధానంపై అవగాహన కల్పించి , తదనంతరం సచివాలయ ఉద్యోగుల నుండి సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయించడం జరిగింది. మహా సంకల్ప గర్జన కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరణలో భాగంగా సచివాలయం ఉద్యోగులు అందరినీ పేరుపేరునా కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించి , కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.. ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కంటి నాగేంద్ర , ఉపాధ్యక్షులు నాగభూషణ , శ్రీనివాసులు , జిల్లా కౌన్సిలర్ గంగరాజు , కార్యవర్గ సభ్యులు రవీంద్ర , వెల్ఫేర్ అసిస్టెంట్లు చంద్రమోహన్, భాస్కర్ రెడ్డి, బాబా ఫక్రుదిన్ , వి ఎస్ ఏ పుష్పలత , సర్వేయర్ అనిల్ కుమార్, ఏ ఎన్ ఎం పరిమళ , సర్వేయర్ చైతన్య బాయి , మహిళా పోలీస్ మానస , డిజిటల్ అసిస్టెంట్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి

**లేపాక్షి ఏప్రిల్ 6 సీమా వార్త :**

లేపాక్షి పంచాయతీ లోని నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ లో నీటి సమస్య ఎక్కువగా నెలకొందని లేపాక్షి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏవో కుల్లాయప్ప కు నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ కాలనీవాసులు వినతి వినతి పత్రం అందజేశారు. లేపాక్షి గ్రామపంచాయతీలో గల షాదీ మహల్ పక్కన నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ లో ఒక బోరు వేయడం జరిగింది. బోరులో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని మోటారు పైపులు వేయడం జరిగింది. అయినా దాదాపు ఒక సంవత్సరం అవు తున్న బోరుకు కలెక్షన్ ఇవ్వలేదన్నారు. ఆ కాలనీ పక్కన ఇందిరమ్మ కాలనీ ఉంది పక్కన జగనన్న లేఔట్ కూడా ఉంది . ఆ కాలనీలన్నింటికీ ఈ బోరు నీళ్లు పుష్క లంగా అవుతాయి నీలం రాజశేఖర్



రెడ్డి నగర్ నుండి జగనన్న లేఅవుట్కు పైప్ లైన్ రెడీగా ఉంది ఇంత సౌకర్యం ఉన్న ఆ బోరుకు కలెక్షన్ ఇవ్వకపోవడం బాధాకరం ఈ వేసవి కాలం ఎండలు మండిపోతున్నాయి. నీళ్లు లేక కాలనీవాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్కడ ఉన్న బోరుకు కనెక్షన్ ఇచ్చి నీళ్లు దాహార్తిని తీర్చాలని లేకపోతే నీళ్ల కోసమే ఉద్యమాలు చేసే పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే సమస్య పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి గౌతమ్ కుమార్, సీనియర్ నాయకులు శివప్ప, నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, ఏఐటియుసి మండల కార్యదర్శి గోవిందు, కాంతమ్మ, రోజా, మమత, లక్ష్మి,, మంజుల, గుల్జార్, దాలప్ప, బాబాజాన్ విక్రమ్ తదితరులు డిమాండ్ చేశారు.

# వైకాపా ఆధ్వర్యంలో మాజీ సర్పంచులకు ఘన సన్మానం

- ప్రజా మద్దతు ఉంది నాయకులు సమిష్టిగా కృషి చేయండి

**అమరాపురం ఏప్రిల్ 6 సీమవార్త**





మండల కేంద్రంలోని మద్దనకుంట మాజీ సర్పంచ్ గోవిందప్ప ఇంటి ఆవరణంలో మాజీ సర్పంచులకు, మాజీ ఉపసర్పంచులకు, మాజీ వార్డ్ మెంబర్లకు వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు, మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప, అమరాపురం ఎంపీపీ ఈరన్న, మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్నాథ్, రాష్ట్ర మాజీ డైరెక్టర్ వీరక్యాతరాయప్ప , ఎంపీటీసీలు నాగభూషణ్, నారాయణ గౌడ్,హనుమంతరాయ, కించప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్, సీనియర్ నాయకులు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాలుకూరు కాంతరాజు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు జగన్ ప్రభుత్వంలో ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో విజయంసాధించి ప్రభుత్వం నుండి బిల్లులు సక్రమంగా రాకున్నా కూడా అప్పుల బాధలతో తమ గ్రామపంచాయతీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్పంచులు సేవ చేశారని కొనియాడారు. టిడిపి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సర్పంచులకు రావలసిన బిల్లులను కూడా అధికారుల ద్వారా నిలుపుదల చేసి ఇబ్బంది పాలు చేశారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లోను వైకాపా అభ్యర్థులను గెలిపించడానికి ప్రజా మద్దతు సిద్ధంగా ఉందని నాయకులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. మండలంలో తనకు ఎలాంటి గ్రూపు లేదని కేవలం జగన్ గ్రూప్ మాత్రమే తమకు ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎక్కడ సమావేశాలు నిర్వహించిన వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ ప్రతి ఒక్క సర్పంచ్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేశారని కరోనా సమయంలో కూడా కష్టపడి పని చేశారని తెలిపారు. అనంతరం మాజీ సర్పంచులకు, మాజీ ఉపసర్పంచులకు, మాజీ వార్డ్ మెంబర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు సర్పంచులు తమ అనుభవాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ,మాజీసర్పంచులు సదానంద్ గౌడ్, నరసింహప్ప, ఈరన్న, గోవిందప్ప, చిత్తన్న, తిప్పేస్వామి, శివలింగప్ప, జితేంద్ర, ఉప సర్పంచులు వెంకటరమణప్ప, నవీన్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,నియోజకవర్గ ఉపాధ్యాయ వైకాపా అధ్యక్షుడు కృష్ణమూర్తి, పంచాయతీ కన్వీనర్లు శివకుమార్, రవికుమార్, మాజీ డీలర్లు రంగనాథ్, వెంకటేష్, మాజీ వాలంటర్ రంగనాథ్ జెకె మూర్తి , వలస నాగేంద్రప్ప,నిద్ర గట్ట మంజునాథ్, భరత్ రాజు, లోకేష్, యువ నాయకులు మల్లికార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరో అడుగు

-మొదటిపేజీ తరువాయి

వర్గాలు పేర్కొన్నాయి.

విజయోత్సవం: అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో అమరావతి ప్రాంత ప్రజలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అలాగే మంత్రి లోకేశ్? అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చినరోజు సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుదామని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలంతా ఇళ్ల ముందు దీపాలు వెలిగించి ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సంబరాల్లో భాగంగా ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అని నినదించారు. కేక్ కట్ చేసి టపాసులు పేల్చారు. విజయోత్సవ సంబరాల్లో కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రవాసాంధ్రుల సంబరాలు: కలల రాజధాని అమరావతికి చట్టబద్ధతపై దేశ విదేశాల్లోనూ ఆంధ్రులు వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధమైన గుర్తింపునిచ్చే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంపై పలుదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు సంబరాలు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా అమెరికాలోని కాలిఫోర్నియా బే ఏరియాలో ఉన్న డబ్లిన్, ప్లజెంటన్ నగరాల్లో ఎన్నారై తెలుగుదేశం పార్టీ నేత శ్రీకాంత్ దొడ్డపనేని ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు చరిత్రాత్మక ఘట్టమని, ప్రతి ఆంధ్రుడికీ గర్వకారణమని పలువురు అన్నారు. ఇది తెలుగు ప్రజల



విజయమని, దేవతల రాజధాని అమరావతికి భగవంతుడి ఆశీర్వాదం ఉన్నందున దీని ఎదుగుదలను ఎవరూ ఆపలేరని తెలిపారు.

జగన్? కొత్త పాట: ఇదిలావుంటే వైఎస్సార్సీపీ అధినేత జగన్? మాత్రం కొత్త రాగం అందుకున్నారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు ప్రాంతంలో 'మావిగన్?' పేరుతో రాజధాని ఏర్పాటు చేయాలని సూచించారు. అయితే దీనిపై కూటమి నేతలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమరావతికి రాజధానిగా చట్టబద్ధత వస్తున్న నేపథ్యంలో మళ్లీ ప్రాంతాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# తుది దశకు భోగాపురం విమానాశ్రయం పనులు

-మొదటిపేజీ తరువాయి

వాయువేగంతో కొనసాగుతున్నాయి. ఎల్అండ్‌టీ ద్వారా ఈ ప్రాజెక్టును జీఎంఆర్ చేపట్టిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి 31.80% మాత్రమే విమానాశ్రయ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది మార్చి నెలాఖరుకు 97% పనులు పూర్తి కావడం విశేషం.

ఎర్త్ రన్‌వే పనులు 100% పూర్తి : విమానాశ్రయ నిర్మాణాన్ని చేపడుతున్న జీఎంఆర్ సంస్థ ప్రతినిధులతో మంత్రి చర్చించారు. అనంతరం విలేకరులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం నిర్మాణ పనులు 97% వరకు పూర్తి అయినట్లు తెలిపారు. జులై 5, 8 లేదా ఆగస్టు 17, 19 తేదీలలో ఏదో ఒక రోజున భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎర్త్ రన్‌వే పనులు 100%తో పాటు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ పనులు కూడా 95% వరకు పూర్తయ్యాయని వెల్లడించారు. విమానాశ్రయానికి అనుసంధానంగా ఉన్న రహదారుల అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా మరో ఆరు విమానాశ్రయాల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ప్రస్తుతం విశాఖపట్నం నుంచి ఏడు ప్రాధాన్య రహదారుల అభివృద్ధి పనులు పురోగతిలో ఉండగా ఆనందపురం కూడలి వద్ద ఎలివేటెడ్ రోడ్ డీపీఆర్ తయారీ జరుగుతోందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు.

ఎర్రబస్సు రాని ప్రాంతానికి ఎయిర్‌పోర్టు ఎందుకని మాజీ సీఎం జగన్ విమానాశ్రయంపై చెప్పింది ఒకటి, చేసింది మరొకటిగా ఉందని బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు. ఎర్రబస్సు కూడా రాని ప్రాంతానికి ఎయిర్ బస్సు సౌకర్యం ఎందుకని అప్పట్లో వైఎస్సార్?సీపీ నేతలు ప్రశ్నించారని గుర్తు



చేశారు. ఇప్పుడు అదే ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని తమ ప్రభుత్వమే ప్రారంభించిందన్నట్లు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్?తో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం : ఈ ఏడాది జనవరిలో భోగాపురం విమానాశ్రయం కార్యకలాపాల సంసిద్ధత దిశగా అడుగులు వేస్తూ, వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్?లో సరికొత్త గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిని సూచిస్తుంది. ఏదైమైనా భోగాపురం విమానాశ్రయం పూర్తైతే ఆంధ్రప్రదేశ్?లో ఉన్న పర్యాటక సామర్థ్యాన్ని వెలికి తీస్తుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన ఈ ప్రాజెక్ట్ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడంతో పాటు పెట్టుబడులను కూడా ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతాన్ని ప్రపంచ విమానయాన, వాణిజ్య పటంలో సుస్థిరంగా నిలుపుతుంది.

# ఆ ఐదుగురు హిట్ లిస్టే...

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పేశారు. తరచూ వివాదాల్లో ఇరుక్కునే ఎమ్మెల్యేలు వన్ టైమ్ ఎమ్మెల్యేలుగానే మిగిలిపోతారని చెప్పారు. అంటే ఎమ్మెల్యేలకు స్పష్టంగా చెప్పేశారు. ఏమాత్రం వివాదాల్లో ఇరుక్కున్నా తాను టిక్కెట్ ఇచ్చేది లేదని ఆయన చెప్పకనే చెప్పారు. ఇప్పటికిప్పుడు చర్యలు ఉండకపోవచ్చు. కానీ భవిష్యత్ లో మాత్రం వారికి టిక్కెట్ ఇచ్చే విషయంలో ఈ వివాదాలన్నీ కౌంట్ అవుతాయని చంద్రబాబు ఎమ్మెల్యేలకు చెప్పకనే చెప్పేశారు. ఎన్ని సార్లు చెప్పినప్పటికీ వారు చెవికెక్కించుకోకపోవడంతో పాటు ఇంకా ఎమ్మెల్యేలు రెచ్చిపోతుండటంతో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారంటున్నారు.ఇటీవల టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలు వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. అనేక మంది అనవసర విషయాల్లో జోక్యం చేసుకుని పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇప్పటి వరకూ చాలా మంది ఎమ్మెల్యేలు గీత దాటినట్లు చంద్రబాబుకు స్పష్టంగా అర్థమయింది. వారికి షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ అయితే తీసుకున్నారు కానీ, సస్పెండ్ చేయలేదు. సస్పెండ్ చేయకపోనంత మాత్రాన చేతకాని తనం అని చూస్తూ ఊరుకోవద్దని అన్నారు. గీత దాటితే ఖచ్చితంగా సస్పెండ్ చేస్తామని చెప్పారు. అలాగే వైఖరి కొనసాగితే సింగిల్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతారని హింట్ ఇచ్చారు.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్దుల్ నజీర్, నరసరావు పేట ఎమ్మెల్యే అరవింద బాబు, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం లుమాత్రం ట్రబుల్ లో ఉన్నట్లేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వెను వెంటనే వీరిపై చర్యలు తీసుకోకపోయినప్పటికీ వచ్చే ఎన్నికల్లో వీరి స్థానంలో కొత్త నేతలకు అవకాశం ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమయినట్లు తెలిసింది.ఎవరు తోక జాడించినా.. ఇప్పటికిప్పుడు వచ్చే ప్రమాదం లేదు కానీ, వచ్చే ఎన్నికల్లో మాత్రం టిక్కెట్ లభించదన్నది స్పష్టంగా చంద్రబాబు చెప్పినట్లయింది. ఇప్పటికైనా ఎమ్మెల్యేల్లో మార్పు వస్తుందా? లేదా?అన్నది చూడాల్సి ఉంది.

**కాఫీ కబుర్లతో ఆకట్టుకుంటున్నలోకేష్**

కాఫీ కబుర్లు' పేరుతో టిడిపి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోంది. టిడిపి కేంద్ర కార్యాలయంలో గత కొన్ని రోజులుగా పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలకు, అదే విధంగా క్లస్టర్ ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి.. ప్రత్యర్థుల పై ఏ విధంగా పై చేయి సాధించాలి... అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లే విషయంపై తర్ఫీదు ఇస్తున్నారు. చంద్రబాబు సహా మంత్రి లోకేష్ తీసుకువస్తున్న పెట్టుబడులు, కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లే అంశాలపై ఏ విధంగా ప్రచారం చేయాలని అంశాలను వారికి వివరిస్తున్నారు. తద్వారా వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీని గెలుపు గుర్రం ఎక్కించడమే లక్ష్యంగా ఈ శిక్షణ జరుగుతోంది. దీనిలో భాగంగా 'కాఫీ కబుర్లు' అనే పేరుతో వినూత్న కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నారు.. దీనిని ప్రధానంగా ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు, అదేవిధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్నారు. గడిచిన వారం రోజుల్లో నారా లోకేష్ రెండుసార్లు పార్టీ కార్యాలయానికి వచ్చారు. చంద్రబాబు సైతం రెండుసార్లు పార్టీ ఆఫీస్ కి వచ్చారు. ఈ సందర్భంగా 'కాఫీ కబుర్లు' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు, పార్టీలో నాయకులకు -కార్యకర్తలకు మధ్య ఉన్న రిలేషన్ అడిగి తెలుసుకుంటున్నారు. ఏవిధంగా ముందుకు సాగాలి. ఉన్నత స్థాయి ప్రజల నుంచి క్షేత్రస్థాయిలో సాధారణ ప్రజల వరకు పార్టీని ఏ విధంగా ముందుకు నడిపించాలనే అంశంపై వారు చర్చిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిత్రమైన విషయం ఏమిటంటే అందరితోపాటు కూర్చుని కాఫీ తాగుతూ వారితో ముచ్చటించడం. ఎవరు ఏం చెప్పినా వినే అవకాశం ఇవ్వడం... ప్రధానంగా కార్యకర్తలను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో వ్యక్తిగత అంశాలకు కూడా ప్రాధాన్య ఇస్తున్నారు. కొంతమంది కార్యకర్తలు తమ కుటుంబాలకు సంబంధించిన అంశాలను కూడా ప్రస్తావిస్తుంటే ఓపికగా వింటున్నారు. పార్టీ పరంగా అయితే వారు చెప్పింది వింటూనే మరికొన్ని సలహాలు సూచనలు ఇస్తున్నారు. మొత్తంగా 'కాఫీ కబుర్లు' కార్యక్రమం టిడిపిలో ఒక ఆసక్తికర పరిణామంగా మారింది. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం పట్ల ఆసక్తి నెలకొంది. ఈ తరహా కార్యక్రమం నిర్వహించడం టిడిపికి ఇదే తొలిసారి. గతంలో బిజెపి 'చాయ్ పే చర్చా' వంటి కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే.

## ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది

-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్, ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిదని చెప్పిన సీఎం దాన్ని సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజలదని స్పష్టం చేశారు. రాయలసీమను ప్రపంచానికే హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నట్లు ప్రకటించారు.

అనంతపురంలో జిల్లాలో భూగర్భ జలాలను 11.25 మీటర్లకు తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటిఎద్దటి లేకుండా చేసేందుకు అండగా ఉంటామన్నారు. రాయలసీమలో సాగునీటి కోసం కొట్లాటలు ఉండేవని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు. భూగర్భ జలాలు పెరిగితే కరెంట్ ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు.

వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి

"శ్రీశైలం, మల్యాలలో పంపులు పెట్టి నీరు తెస్తున్నాం. యాడికి మండలాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేసే బాధ్యత మాది. ఈ ఏడాది 70 టీఎంసీల నీటిని అనంతపురం జిల్లాకు తీసుకువచ్చాం. నీరు సమృద్ధిగా ఉంటేనే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. దేశంలోనే ఎక్కువ పళ్లు, కూరగాయలు పండే జిల్లాగా అనంతపురాన్ని మారుస్తాం. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. గంగా నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలి. ఈ 21 నెలల్లో పోలవరం డయాఫ్రం వాల్ కొత్తది కట్టాం" అని చంద్రబాబు తెలిపారు.

గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి

"వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు అదే సంపద సృష్టిస్తుంది" అని చంద్రబాబు అన్నారు. "నీటిబొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలి. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు-ప్రగతి తీసుకువచ్చాం. పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని పంటలకు మళ్లించాలి. రాయలసీమలోని 20 వేల చెరువులు పూర్తిగా నింపాం. భూగర్భ జలాలు పెంచాం, ఇంకా పెంచేందుకు చర్యలు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీళ్లు నిల్వ ఉంచుకుంటే చాలు, అవే సంపద సృష్టిస్తాయి."

జగన్‌కు పిచ్చి ముదిరింది : నదుల అనుసంధానంతో ఏపీకి నీటి భద్రత కల్పిస్తామన్న సీఎం సాగునీటి చెరువులు, కాలువలను పునరుద్ధరించే విషయంలో రాజీ పడొద్దని అధికారులకు తేల్చిచెప్పారు. ఇదే సమయంలో అమరావతి విషయంలో వైఎస్సార్సీపీ తీరును తూర్పారబట్టిన చంద్రబాబు, జగన్‌కు పిచ్చి ముదిరిందని ఎద్దేవా చేశారు. మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైఎస్సార్సీపీపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. "రాష్ట్రంపై పగబట్టారు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని అది అమరావతి" అని సీఎం స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీకి రూ.21 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్న చంద్రబాబు, అమరావతి, విశాఖ, తిరుపతి మెగా సిటీలుగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు.

## ఏపీకి అదనంగా చేరిన 1.90 లక్షల డోసుల హెచ్‌పీవీ టీకా

-మొదటిపేజీ తరువాయి

డోసుల వ్యాక్సిన్ ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం ఓ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ వ్యాక్సిన్ ను సదరు జిల్లాల్లోని బాలికల సంఖ్యకు అనుగుణంగా పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. వచ్చే మే నెల వరకు బాలికలకు నిరాటకంగా వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగిసినందున వ్యాక్సిన్ పంపిణీలో మరింత వేగం పెరుగుతుంది. గ్రామ/వార్డు సచివాలయాల్లో రికార్డుల ఆధారంగా 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్లు దాటని బాలికలు రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మంది ఉన్నారు. వీరిలో సోమవారం మధ్యాహ్నం వరకు 1,14,512 (33.19%) మంది బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చారు. అత్యధికంగా కర్నూలు జిల్లా--6,785, నెల్లూరు జిల్లాలో 6,726, వైఎస్సార్--6,725, అనంతపురం జిల్లాలో 6,655 మంది బాలికలకు చొప్పున వ్యాక్సిన్ పంపిణీ జరిగింది తక్కువగా పోలవరం జిల్లా--669, అల్లూరి సీతారామరాజు--1,063, శ్రీ సత్యసాయి--2,769, అనకాపల్లి జిల్లాలో 2,959 మందికి చొప్పున వ్యాక్సిన్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికీ వాక్సిన్ పంపిణీ నిరాటకంగా కొనసాగుతోంది. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (వ్యాక్సిన్ భద్రపరిచే) సౌకర్యం ఉన్నట్లు గుర్తించిన ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య కేంద్రా(1,645)ల్లో వ్యాక్సిన్ అందిస్తున్నారు. టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30 నిమిషాలపాటు అక్కడే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు ఎటువంటి రియాక్షన్ కేసెస్ నమోదు కాలేదని అధికారులు తెలిపారు. కేంద్ర మార్గదర్శకాలు అనుసరించి బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందంజలో ఉంది. గర్భాశయ ముఖ క్యాన్సర్ను నివారించడంలో హెచ్?పవ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తోంది ఈ హెచ్పీవీ టీకా సురక్షితమైనది. ప్రభావవంతమైంది. రెండు విడతలుగా కలిపి రాష్ట్రానికి కేంద్రం నుంచి 3,81,780 డోసుల టీకా వచ్చింది. మరోవైపు..కేంద్రౌనుంచి వచ్చిన ఆదేశాల మేరకు తొలి విడతలో వచ్చిన వాక్సిన్ లో 500 డోసులను యానాంకు పంపించారు.

## విద్యార్థులు యువ శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశసేవలో భాగం కావాలి

-మొదటిపేజీ తరువాయి

అనంతరం బంగారు పతకాలు సాధించిన 31 మంది విద్యార్థులకు బంగారు పతకాలను గవర్నర్ చేతుల మీదుగా పట్టాలతో పాటుగా అందించారు. ఈ స్నాతకోత్సవంలో 75 మందికి పీహెచ్?డీ పట్టాలను ప్రదానం చేశారు. మొత్తం 130 కళాశాలకు పైగా 40,782 మందికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాలను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. అదే విధంగా వారి తల్లిదండ్రుల కలలను విద్యార్థులు సాకారం చేసే దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ అవకాశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని ఆయన అన్నారు. నేటి విద్యార్థులంతా ఇవాళ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన టెస్సీ థామస్?ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. అందుకు అనుగుణంగా ఇంజినీరింగ్ ఔత్సాహికులు తమలోని నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని ఉద్యోగ అవకాశాలను ఏర్పరచుకోవాలని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మీరే పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులుగా వృద్ధి చెంది మన దేశానికి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు. విద్యలో మీరు (విద్యార్థులు) చూపించిన ప్రతిభకు ఈ స్నాతకోత్సవం వేదికగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. అదే విధంగా ఉపాధ్యాయులు, మిత్రులు, తల్లిదండ్రుల ద్వారా వారి వద్దనున్న విద్యను నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని గవర్నర్ వివరించారు. విద్యార్థులకు తమ చదువులకు కావాల్సిన ప్రోత్సాహం ఉపాధ్యాయులు, తమ తల్లిదండ్రులు, మిత్రుల ద్వారా లభించినప్పుడే వారు రెట్టింపు విశ్వాసంతో వారి లక్ష్యసాధనకు కృషి చేస్తారని ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. విద్యార్థి విజయంలో వీరు పోషించే పాత్ర మరవలేనిదిగా ఆయన భావించారు. ఈ సందర్భంగా వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. విద్యలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్?ను ప్రదానం చేసిన గవర్నర్, విద్యార్థులందరికీ అభినందనలను తెలియజేశారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881